క్లుప్తంగా

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ఇబ్రహీంపట్నం రూరల్: ఆంగ్ల భాష పరిజ్ఞానంపై జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని ఎంపీపటేల్‌గూడ ప్రభుత్వ పాఠశాల విద్యార్థి కె.జస్వంత్ ఎన్నికయ్యాడు. ఇంగ్లిష్ స్టోరీ టెల్లింగ్‌లో రంగారెడ్డి జిల్లా స్థాయిలో జరిగిన పోటీలో జస్వంత్ ద్వితీయ బహుమతి సాధించాడు. ఫిబ్రవరి 13న వరంగల్‌లో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా గైడ్ టీచర్ సోలమన్, విద్యార్థి జస్వంత్‌లను పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు వరకాల పరమేష్, ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్, యాదగిరిరెడ్డి మెడల్స్‌తో సత్కరించారు.

ఇంటి నిర్మాణానికి చేయూత

తలకొండపల్లి: మండల పరిధిలోని చౌదర్‌పల్లికి చెందిన నిరుపేద సప్పిడి యాదమ్మ ఇంటి నిర్మాణం కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్టు సభ్యులు మంగళవారం సిమెంట్, స్టీల్, ఇసుక, ఇటుక తదితర సామగ్రిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో సభ్యులు ప్రదీప్‌రెడ్డి, రాంరెడ్డి, ఎంపీటీసీ పెంటమ్మ, రామస్వామి, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

జయంతి వేడుకలకు రండి



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నేతలు

తలకొండపల్లి: సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను ఫిబ్రవరి 12న హైదరాబాద్ బంజారా భవన్‌లో లంబాడీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. లంబాడీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ పిలుపు మేరకు మండల పరిధిలోని హర్యానాయక్ తండాకు చెందిన లంబాడి ఐక్యవేదిక మండల కోఆర్డినేటర్ కృష్ణ నేతృత్వంలో నాయకులు.. జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్‌ను హైదరాబాద్‌లో మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా ఉత్సవాలకు సంబంధించి వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యమంలో సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు గోపాల్‌నాయక్, లక్ష్మ్‌నాయక్, కృష్ణనాయక్, తావుర్యా, కుమార్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కంటివెలుగు

తలకొండపల్లి: మండల కేంద్రం, వెల్జాల్‌లో నిర్వహించిన కంటివెలుగు వైద్య శిబిరంలో మంగళవారం కంటి వైద్యులు 310 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. దృష్టిలోపాలున్నవారికి కళ్లద్దాలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్లు సైదమ్మ, కల్పన, శ్వేత, రామకృష్ణ, మల్లికార్జున్, హెచ్‌ఎ మల్లయ్య, రామచంద్రయ్య, మాధవి, స్వాతి, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

5వ వార్డులో..

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ వైస్‌చైర్మన్ ఆకుల యాదగిరి, కౌన్సిలర్ సుధాకర్ మంగళవారం ప్రారంభించారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కౌన్సిలర్లు భర్తకి జగన్, బాల్‌రాజ్, టీఆర్‌ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు అల్వాల వెంకట్‌రెడ్డి, నాయకులు జగదీశ్ యాదవ్, మల్లేష్, శ్రీనివాస్‌రెడ్డి, ముత్యాల చిన్న, ప్రభు, మహేశ్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

తలకొండపల్లి: మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లికి చెందిన చిట్టమ్మ (58) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందింది. బీఆర్‌ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.3,000 ఆర్థికసహాయం అందజేశారు. కార్యక్రమంలో రాజు, జంగయ్య, మల్లేశ్, శ్రీను, విజయ్, కొండల్, యాదయ్య, పాండు, రాములు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబ సభ్యులకు..

మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లికి చెందిన చిట్టమ్మ (58) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందింది. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి రూ.5,000,చంద్రశేఖర్‌రెడ్డి రూ.3,000 ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు నూనె రాఘవేందర్‌యాదవ్, రాజు, జంగయ్య, మల్లేష్, శ్రీను, విజయ్, కొండల్, యాదయ్య, పాండు, రాములు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన



భూమిపూజ చేస్తున్న సర్పంచ్ రమేష్ తదితరులు

యాచారం: మండల పరిధిలోని తాడిపర్తి గ్రామంలో గ్రంథాలయ నూతన భవన నిర్మాణ పనులకు మంగళవారం గ్రామ సర్పంచ్ రమేష్ శంకుస్థాపన చేశారు. ఎస్‌ఆర్‌ఐ, అమెజాన్ ఆర్థిక సహకారంతో రూ.15 లక్షల నిధులతో భవన నిర్మాణం చేపట్టనున్నారు. గ్రామాభివృద్ధిలో దాతలు భాగస్వాములు కావాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నిర్మల, వార్డు సభ్యుడు రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలకు ముస్తాబు

- ఈనెల 12 నుంచి వెల్జాల్ వేదాద్రి లక్ష్మీనృసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు
- ఐదు రోజులపాటు కొనసాగనున్న వేడుకలు
- ఏర్పాట్లను పూర్తిచేసిన నిర్వాహకులు



లక్ష్మీనృసింహ స్వామి ఆలయం

తలకొండపల్లి: మండల పరిధిలోని వెల్జాల్‌లో కొలువైఉన్న శ్రీ వేదాద్రి లక్ష్మీనృసింహస్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబయ్యింది. ఈ ఆలయం యాదగిరి గుట్టలోని వేదాద్రి శ్రీ లక్ష్మీనృసింహస్వామి ఆలయంగా ప్రసిద్ధి గాంచినది. ప్రకృతి అందాల్లో నిర్మించిన ఈ ఆలయం భక్తులకు ఆధ్యాత్మికతతో పాటు ఆహ్లాదాన్ని పంచుతోంది. ఈ ఆలయానికి దాదాపు వెయ్యేళ్ల చరిత్ర ఉందని పూర్వీకుల సమాచారం.

భక్తుల కొంగుబంగారం..

మొదట ఈ ఆలయం చిన్న గుడిగా ఉండేది. దాతల నుంచి సేకరించిన విరాళాలతో ఆలయాన్ని పునర్నిర్మించారు. గర్భగుడి, ఆలయ ముఖద్వారం, కిచెన్ షెడ్, కంపౌండ్‌వాల్, తదితర సౌకర్యాలు కల్పించారు. భక్తుల కొంగుబంగారంగా కొలిచే ఈ ఆలయానికి చుట్టుపక్కల గ్రామాలతో పాటు హైదరాబాద్ నగరం నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారు. ఆలయంలో ఆగమశాస్త్రం ప్రకారం శాస్త్రోక్తంగా నిత్యోత్సవ, పక్షోత్సవ, మాసోత్సవ, అధ్యనోత్సవ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. ప్రతియేటా నిర్వహించే ఈ ఆలయ బ్రహ్మోత్సవాలు.. ఈ యేడాది ఫిబ్రవరి 12న ప్రారంభమై ఐదు రోజులపాటు కొనసాగనున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ వేదాద్రి లక్ష్మీనృసింహస్వామి, గణపతి, సుబ్రమణ్యస్వామి, జ్ఞానసరస్వతి, గరుత్మంత, ఆదిశంకరాచార్య, విగ్రహాలతో పాటు ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించనున్నారు. భక్తులు విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

ఉత్సవాలను విజయవంతం చేయాలి

ప్రతి ఏడాదిలాగే ఈ యేడాది కూడా బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తాం. భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తిచేశాం. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 16న విగ్రహప్రతిష్ఠాపన కార్యక్రమం ఉంటుంది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలి.

– శ్రీనివాసమూర్తి, ఆలయ అర్చకులు

పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి

బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర నలుమూలలు నుంచి భక్తులు తరలివస్తుంటారు. ప్రభుత్వ పెద్దలు ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి. ఆలయానికి మరింత మెరుగైన రోడ్డు సౌకర్యం కల్పించడంతో పాటు ఆలయంలో మౌలిక సదుపాయాలు కల్పించాలి.

– శ్రీనివాస్‌యాదవ్, మాజీ ఎంపీపీ, వెల్జాల్

ఆరుట్లను మరింత అభివృద్ధి చేస్తాం

ప్రగతి నివేదన యాత్రలో ప్రశాంత్‌కుమార్‌రెడ్డి



ఆరుట్లలో పాదయాత్ర చేస్తున్న ప్రశాంత్‌కుమార్‌రెడ్డి

మంచాల: బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని ఆ పార్టీ యువనేత మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆయన చేపట్టిన ప్రగతి నివేదన యాత్ర మంగళవారం మండల పరిధిలోని చెన్నారెడ్డిగూడ, ఆరుట్ల గ్రామాల్లో కొనసాగింది. ప్రశాంత్‌కుమార్‌రెడ్డి ఇంటింటికి తిరిగి ప్రజాసమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీసారు. ఇబ్రహీంపట్నం నుండి ఆరుట్ల వరకు రూ.17 కోట్లతో డబుల్ రోడ్డు వేయడం జరిగిందన్నారు. ఆరుట్ల గ్రామంలో సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఇతర అభివృద్ధి కార్యక్రమాల కోసం ఇప్పటివరకు బీఆర్‌ఎస్ సర్కార్ రూ.1.67 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సహకారంతో ఆరుట్ల గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య, మండల అధ్యక్షుడు చీరాల రమేష్, ప్రధాన కార్యదర్శి బహదూర్, ఎంపీటీసీ సభ్యులు కావలి శ్రీనివాస్, పరంగ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జానీపాషా, వార్డుసభ్యుడు సద్దాంహుసేన్, నాయకులు సికిందర్‌రెడ్డి, శ్రీశైలం, వెంకటేశ్, గోపాల్, రాములు, అనిల్, మహేందర్, జంగయ్య, సురేష్, సతీష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

కోర్టు భవనానికి స్థలం కేటాయించండి



ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న న్యాయవాదులు

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలో కోర్టు భవనం నిర్మాణం కోసం అనువైన స్థలం కేటాయించాలని ఆమనగల్లు బార్ అసోసియేషన్ సభ్యులు..ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను కోరారు. హైదరాబాద్‌లో మంగళవారం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మణ్‌శర్మ ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జగన్, యాదీలాల్, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, న్యాయవాదులు రామకృష్ణ, శేఖర్, మల్లేశ్, మధు, కృష్ణ, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణుల ఆర్థికాభివృద్ధికి కృషి

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి



రాఘవేందర్‌రెడ్డిని సత్కరిస్తున్న నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు

ఆమనగల్లు: నియోజకవర్గ ప్రజలకు విద్య, ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ పనిచేస్తుందని ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. ఆమనగల్లు పట్టణంలోని గుర్రంగుట్ట కాలనీలో నిర్మిస్తున్న నాయీబ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా ఉచితంగా కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఆపద సమయంలో వైద్య సహాయం అందించడానికి ఉచితంగా అంబులెన్స్‌లను ఏర్పాటు చేశామని చెప్పారు. నాయీబ్రాహ్మణ కమ్యూనిటీహాల్ నిర్మాణానికి రూ.3 లక్షలు అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. నాయీబ్రాహ్మణుల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు గణేశ్, రమేశ్, యాదయ్య, బాలు, శేఖర్, కోటయ్య, భిక్షపతి తదితరులు ఉన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అన్నివర్గాల సంక్షేమం

ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



కడ్తాల్: పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కడ్తాల్: అన్నివర్గాల సంక్షేమమే బీఆర్‌ఎస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. మండల పరిధిలోని రేఖ్యతండా పంచాయతీలో రూ.20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు, సీసీరోడ్డు నిర్మాణ పనులకు ఎంపీపీ కమ్లీ మోత్యానాయక్, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్‌తో కలిసి మంగళవారం ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మాణానికి రూ.13.89 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. దీంతోపాటు నియోజకవర్గంలోని 44 గ్రామ పంచాయతీ నూతన భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయన్నారు. కడ్తాల్ మండలంలో 9 గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలకు ఒక్కో భవన నిర్మాణానికి రూ.20 లక్షల చొప్పున నిధులు విడుదలయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్ గుప్త, రైతుబంధు మండల అధ్యక్షుడు వీరయ్య, సర్పంచ్‌లు సులోచన, హరిచంద్, ఎంపీటీసీ మంజుల, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింహ, ఉప సర్పంచ్‌లు రామకృష్ణ, ముత్యాలు, నాయకులు కోట్యా, రాములునాయక్, ఏఈ పరమేశ్ ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

మండల కేంద్రానికి చెందిన సాయికుమార్‌కు రూ.28 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరయ్యింది. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ చెక్కు అందజేశారు. జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్త, ఉప సర్పంచ్ రామకృష్ణ, నాయకులు జైపాల్‌రెడ్డి, రాజేందర్‌యాదవ్, బీక్యానాయక్ ఉన్నారు.

మహాధర్నా వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



మహాధర్నా వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న బీఎంఎస్ నాయకులు

ఆమనగల్లు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 14న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద బీఎంఎస్(భారతీయ మజ్దూర్ సంఘ్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాధర్నాను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి ముత్యాల శ్రీనివాస్, నీలకంట వెంకటేశం, జనార్ధన్ తెలిపారు. ఆమనగల్లు పట్టణంలోని సూర్యలక్ష్మి కాటన్‌మిల్లు ఆవరణలో మంగళవారం మహాధర్నాకు సంబంధించి వాల్‌పోస్టర్లను స్థానిక బీఎంఎస్, సూర్యలక్ష్మి కాటన్‌మిల్లు కార్మిక సంఘం నాయకులతో కలిసి వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9 ఏళ్లు కావస్తున్నా రాష్ట్రంలోని కోటిన్నరమంది కార్మికులకు మాత్రం ఎలాంటి ప్రయోజనం కలగలేదని ఆరోపించారు. కనీస వేతన జీఓను వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు. అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని, జీడీఎస్‌లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని.. అసంఘటిత రంగ కార్మికులకు ఈఎస్‌ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు యాదయ్య, లక్యానాయక్, శంకర్‌రావ్, చందర్, అలివేలు, సుగుణమ్మ, కృష్ణరావ్, పంతునాయక్, రాజు, మల్లిక్, అప్పారావ్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న నిరాహార దీక్ష

యాచారం: బొక్కల కంపెనీని మూసేయాలని డిమాండ్ చేస్తూ కొత్తపల్లి గ్రామస్తులు చేపట్టిన దీక్ష మంగళవారానికి ఆరో రోజుకు చేరింది. పలు పార్టీల నాయకులు, ప్రజాసంఘాలు, మహిళలు, యువత స్వచ్ఛందంగా నిరాహార దీక్షకు మద్దతు తెలిపారు. తెలంగాణ మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, రాష్ట్ర అధ్యక్షుడు చిక్కుడు గుండాలు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ తదితరులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ఎంపీటీసీ సభ్యురాలు సుమతమ్మ, ఉపసర్పంచ్ కావలి జగన్, మాజీ సర్పంచ్ నాగిళ్ల వెంకటయ్య, నాయకులు శ్రీనువాస్‌గౌడ్, విప్లవకుమార్, కన్నానాయక్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

యాచారం: అభివృద్ధి పనుల విషయంలో నిర్లక్ష్యం తగదని ఎంపీపీ కొప్పు సుకన్య అన్నారు. మండల పరిధిలోని గాండ్లగూడెం, మల్కీజ్‌గూడెం గ్రామాల్లో నిర్వహిస్తున్న పలు అభివృద్ధి పనులను మంగళవారం ఆమె పరిశీలించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. నాసిరకం పనులు చేస్తే బిల్లులు నిలిపేయడంతో పాటు కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఏఈ ఉస్మాన్, యాచారం ఉప సర్పంచ్ లత, కార్యదర్శి తిరుపతయ్య ఉన్నారు.

జననీ సొసైటీ సేవలు అభినందనీయం

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభు



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న విద్యార్థులు

ఇబ్రహీంపట్నం: జననీ సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు, అధ్యాపకులకు, సిబ్బందికి.. బీపీ, రక్త పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రభు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తన బ్లడ్ గ్రూప్‌ను తెలుసుకొని ఉండాలన్నారు. తద్వార భవిష్యత్‌కి మంచిదన్నారు. జననీ సొసైటీ సేవలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు శ్రీకాంత్, సుజాత, వరుణ్, ఆనంద్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నాగోజీ, ఎన్‌ఎస్‌ఎస్ విభాగానికి చెందిన అనితారాణి, అధ్యాపకులు మల్లికార్జున్, రజిత పాల్గొన్నారు.

ప్రమాద బాధితులకు అండగా ఉంటాం

బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రమేష్‌గౌడ్



జంగయ్య కుటుంబ సభ్యులకు పరిహారం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

యాచారం: మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి చేపట్టిన ప్రగతి నివేదన పాదయాత్ర సభలో గడ్డమల్లయ్యగూడలో ప్రమాదవశాత్తు ప్రమాదం జరిగితే రాజకీయం చేయడం సిగ్గుచేటని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్ అన్నారు. గడ్డమల్లయ్యగూడలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన నర్రె జంగయ్య కుటుంబ సభ్యులను మంగళవారం బీఆర్‌ఎస్ శ్రేణులు పరామర్శించారు. వారికి రూ.5 లక్షల పరిహారాన్ని అందజేశారు. అలాగే ప్రమాదంలో గాయపడిన వారందరినీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నివిధాలుగా ఆదుకుంటారని అన్నారు. బాధిత కుటుంబ సభ్యులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు చిన్నోళ్ల జంగమ్మ, యాచారం పీఏసీఎస్ చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్‌రెడ్డి, గడ్డమల్లయ్యగూడ గ్రామ శాఖ అధ్యక్షుడు బీరప్ప, నాయకులు దానయ్య, జంగయ్య, రామలింగారెడ్డి, సురేష్‌రెడ్డి, బాల్‌రాజ్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

నారాయణపురానికి బస్సు సర్వీస్ నడపండి

ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌కు నేతల వినతి

మంచాల: మంచాల మండలంలోని బండలేమూర్ టూ యాదాద్రి జిల్లా నారాయణపురం వరకు ఆర్టీసీ బస్సును నడిపించాలని బండలేమూర్ గ్రామ సీపీఎం నాయకులు కోరారు. మంగళవారం నగరంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రజల సౌకరార్థం తక్షణమే బస్సు సర్వీస్ నడపాలని కోరారు. నాయకులు కిషన్‌నాయక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌కు బస్సు నడిపించండి

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం నుంచి బండలేమూర్ మీదుగా నారాయణపురంకు ఇదివరకు నిలిపివేసిన ఆర్టీసీ బస్సు సర్వీస్‌ను పునరుద్ధరించాలని సీపీఎం నేతలు మంగళవారం ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌కు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా కొంగరకలాన్ పరిధిలో ఉన్న జిల్లా కలెక్టరేట్‌కు ఇబ్రహీంపట్నం నుంచి బస్సును నడిపించాలని వారు సజ్జనార్‌ను కోరారు. ఆయా విజ్ఞప్తులకు సజ్జనార్ సానుకూలంగా స్పందించారు.

వైభవంగా ప్రతిష్ఠాపన ఉత్సవాలు



శోభాయాత్రలో శివస్వాములు, భక్తులు

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని శ్రీ హరిహర పుత్ర అయ్యప్పస్వామి దేవాలయం ఆవరణలో నూతనంగా నిర్మించిన శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయాన్ని పట్టణానికి చెందిన రేగట్టి శ్రీనివాస్ సహకారంతో నిర్మించారు. ఆలయ కలశాలతో పట్టణంలో శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి, ఆలయ నిర్మాణదాత రేగట్టి శ్రీనివాసులు, శివస్వాములు పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు.

సమాజాభివృద్ధిలో మహిళలే కీలకం

స్త్రీ, శిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ విశాల



అవగాహన ర్యాలీలో పాల్గొన్న మహిళలు, పోలీసులు

ఆమనగల్లు: సమాజంలో ఆడపిల్లల పట్ల వివక్ష తగదని, సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని స్త్రీ, శిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ జిల్లా చైర్‌పర్సన్ తాండ్ర విశాల అన్నారు. జాతీయ బాలికా దినోత్సవంలో భాగంగా మంగళవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమాన్ని పట్టణంలోని కల్యాణి గార్డెన్స్‌లో నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పట్టణంలో భారీర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విశాల, ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి మోతీ, జెడ్పీటీసీ సభ్యురాలు అనురాధ, ఎంపీపీ అనిత బేటీ బచావో.. బేటీ పడావో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. విద్యార్థినులకు పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో విశాల మాట్లాడుతూ.. ఆడపిల్లల పట్ల వివక్ష మానేసి వారి మనుగడకు పాటుపడాలని కోరారు. సమాజంలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న లింగ వివక్ష, హింస, వేధింపులు, బాల్య వివాహాల నిర్మూలన, వరకట్న నిషేధం, ఆరోగ్య సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దుర్గయ్య, ఐసీడీఎస్ సీడీపీఓ సక్కుబాయి, తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీఓలు ఫారూక్‌హుస్సేన్, రామకృష్ణ, రాఘవులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు శబరి, సరళ, జయమ్మ, బాలమణి, తిరుమల, జిల్లా లీగల్ కౌన్సిలర్ విజయ్‌భాస్కర్, ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి: బీఎస్పీ

మంచాల: మండల పరిధిలోని నోములలో బీఎస్పీ ఆధ్వర్యంలో మంగళవారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. 52 శాతం ఉన్నటువంటి బీసీలకు రాజకీయ, విద్యారంగంలో తగిన రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ కోటి సంతకాల సేకరణ చేపట్టామన్నారు. బడుగు, బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాడే పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అన్నారు. ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాములు, ఉపాధ్యక్షులు యాదగిరి, మండల అధ్యక్షుడు మహేందర్, నాయకులు కృష్ణప్రసాద్, యాదయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

ఆరు పనిదినాలు కల్పించండి

కొనసాగుతున్న క్రీడా కార్మికుల దీక్ష

యాచారం: గునుగల్ మెట్ట వ్యవసాయ పరిశోధన క్షేత్రంలో పనిచేస్తున్న కార్మికులకు వారానికి ఆరు రోజులు పని కల్పించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. క్రిడా క్షేత్రంలో పనిచేస్తున్న కార్మికులు చేపట్టిన నిరసన దీక్ష మంగళవారం పలు ప్రజా సంఘాల నాయకులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ... గతంలో మాదిరిగానే కాంట్రాక్టు కార్మికులకు వారంలో ఆరు రోజుల పనిదినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు నర్సింహ, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.